# లక్ష్మణ్‌పూర్- బాతె తర్వాత

బాతె బీహార్ రాష్ట్రం జహానాబాద్ జిల్లాలో సోన్‌నది ఒడ్డున ఉన్న ఒక గ్రామం. అవే ఊరికి లక్ష్మణ్‌పూర్ అన్న పేరు కూడ ఉంది. రెంటినీ కలిపి లక్ష్మణ్‌పూర్-బాతె అని కూడ పిలుస్తారు. ఆ గ్రామంలో 1997 డిసెంబర్ 1 నాడు జరిగిన మారణకాండ ఇప్పటికే చరిత్రలో కలిసి పోయింది. సంఖ్యలో తేడాయే తప్ప బీహార్‌కు మూకుమ్మడి ఊచకోతలు కొత్తకాదు కదా! బీహార్ రాష్ట్ర పరిపాలనా యంత్రాగమయితే ఆ ఘటనకంటే దానికి జరగగల ప్రతీకారాన్ని గురించి ఎక్కువ ఆలోచిస్తూ ఉంది. బాతే ఏ నక్సలైట్ పార్టీకీ పెద్దగా బలం ఉన్న గ్రామం కాదుగానీ ఆ ప్రాంతం మొత్తంగా సిపిఐ (ఎంఎల్) 'లిబరేషన్', సిపిఐ (ఎం ఎల్) 'పార్టీ యూనిటీ'ల ప్రాబల్యం ఉన్న ప్రాంతం. ఆ గ్రామంలోనూ రెండు పార్టీలకూ కొంత మద్దతు ఉంది. ఊచకోత తరువాత మృతుల స్మృతిలో 'లిబరేషన్' మారణకాండ జరిగిన టోలా (పల్లె లేక వాడ) లో పెద్ద స్థూపం నిర్మించింది. ఈ రెండు పార్టీలేకాక మూడవ ప్రధాన విప్లవ కమ్యూనిస్టుపార్టీ అయిన ఎంసిసి కూడ ఊచకోతకు బాధ్యులయిన రణబీర్‌సేన పైన ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటనలు ఇచ్చి ఉన్నాయి. 'లిబరేషన్' ఇప్పటికే (1998 జనవరి 9 నాడు) అర్వాల్ బ్లాక్ (తాలూకా)లోని చోరమ్ అనే గ్రామంలో భూమిహార్ కులస్థులపై దాడి చేసి 9మందిని (వారిలో 8మంది భూమిహార్లు కాగా ఒకతను బ్రాహ్మణుడు) చంపింది. రణబీర్‌సేన భూమిహార్ కులంలో పునాది ఉన్న ప్రైవేట్ సాయుధ ముఠా. కాబట్టి చోరమ్ ఘటనను బాతెకు ప్రతీకారంగానే అందరూ అర్థం చేసుకున్నారు. అందువల్ల బీహార్ రాష్ట్రప్రభుత్వం 'బాతె' కంటే 'బాతె తరువాత' గురించి ఎక్కువ ఆలోచిస్తున్నది. దీని ఫలితమేమిటంటే ఏ దళిత బహుజన పేదప్రజానీకమైతే బాతెలో ఊచకోతకు గురయ్యారో అవే కులాలకూ వర్గాలకూ చెందిన ప్రజలే మళ్లీ ఇప్పుడు (నక్సలైట్ల ప్రతీకారాన్ని నిలువరించే పేరిట) జహానాబాద్, పాట్నా, గయ జిల్లాలలో పోలీసు నిర్బంధానికి గురి అవుతున్నారు!

బీహార్ రాష్ట్రప్రభుత్వం 'బాతె' కంటే 'బాతె తరువాత' గురించి ఎక్కువ ఆలోచిస్తున్నది. దీని ఫలితమేమిటంటే ఏ దళిత బహుజన పేదప్రజానీకమైతే బాతెలో ఊచకోతకు గురయ్యారో అవే కులాలకూ వర్గాలకూ చెందిన ప్రజలే మళ్లీ ఇప్పుడు (నక్సలైట్ల ప్రతీకారాన్ని నిలువరించే పేరిట) జహానాబాద్, పాట్నా, గయ జిల్లాలలో పోలీసు నిర్బంధానికి గురి అవుతున్నారు!

ఈ పరిస్థితినీ దాని పర్యవసానాలనూ పరిశీలించడానికి ఏడు పౌర ప్రజాస్వామ్య హక్కుల సంఘాలకు చెందిన బృందం పార్లమెంట్ ఎన్నికలకు ముందు (ఫిబ్రవరి 10,11,12 తేదీలలో) పాట్నా, జహానాబాద్ జిల్లాలలో పర్యటించింది. మొత్తం 16 గ్రామాలు (బాతె, చోరమ్‌లతో సహా) తిరిగి బాధిత ప్రజలతోనూ జహానాబాద్ జిల్లా పోలీసు అధికారులతోనూ మాట్లాడింది. ఆ సంఘాలు: పీపుల్స్ యూనియన్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్ (పి.యు.డి. ఆర్, ఢిల్లీ), లోక్‌షాహి హక్ సంఘటన (ఎల్‌హెచ్ ఎస్, మహారాష్ట్ర), పీపుల్స్ డెమొక్రటిక్ ఫోరం (పి.డి.ఎఫ్, కర్నాటక), ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం (ఎపిసిఎల్‌సి), నార్త్ ఈస్ట్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ (ఎన్ ఇ సి ఒ హెచ్ ఆర్), కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రటిక్ రైట్స్ (సిపిడిఆర్, ముంబాయి), లోక్ అధికార్ సంఘ్ (గుజరాత్). ఈ బృందం తుది నివేదిక త్వరలో అచ్చవుతుంది. పర్యటన సారాంశాన్ని ఇక్కడ క్లుప్తంగా ఇస్తున్నాం.

## బాతె ఘటన

తమ గ్రామంమీద రణబీర్‌సేన దాడి చేస్తుందని బాతె గ్రామప్రజలు ఎన్నడూ అనుకోలేదు. ఆ ఊరిలో కూడ కొందరు భూమిహార్ కులస్తులున్నారు. వారికి రణబీర్‌సేనతో సంబంధాలు ఉండి ఉండవచ్చు. కానీ రణబీర్‌సేన ప్రధానంగా ఉండేది సోన్‌నదికి అవల ఉన్న భోజ్‌పూర్ జిల్లాలో. సోన్‌నది జహానాబాద్, భోజ్‌పూర్ జిల్లాలను వేరుచేస్తూ ప్రవహిస్తుంది. దిగువన పాట్నా, భోజ్‌పూర్ జిల్లాలను వేరు చేస్తూ చివరికి పాట్నా, భోజ్‌పూర్, శరన్ జిల్లాలు కలిసేచోట గంగానదిలో కలుస్తుంది.

తొలినాడు బీహార్‌లో నక్సలైట్ ఉద్యమానికి భోజ్‌పూర్ జిల్లాయే కేంద్రం. ఈ రోజు ఆ జిల్లాలోనూ దానిని విభజించి రూపొందించిన బక్సర్ జిల్లాలోనూ నక్సలైట్ల ప్రాబల్యం కొంత తగ్గింది. ('లిబరేషన్' పార్టీకి ఇంకా కొంత బలం ఉన్నప్పటికీ) అగ్రకుల పెత్తందార్ల సేనలలో అతి క్రూరమైన ముఠాగా పేరుపొందిన రణబీర్‌సేనకు భోజ్‌పూర్ కేంద్రంగా మారింది. సోన్‌కు ఆవలనున్న జహానాబాద్, పాట్నా జిల్లాలలోని భూమిహార్‌లలో రణబీర్‌సేన వైపు ఆశగా చూసేవారు ఉన్నారు. పాట్నా జిల్లాలోనయితే రణబీర్‌సేనను ఆర్గనైజ్ చేసే ప్రయత్నం ఒక సంవత్సరకాలంగా చేస్తున్నవారూ ఉన్నారు. కొన్ని దాడులు కూడ జరిగాయి. కాని జహానాబాద్‌లో తక్కువే. తమ ఊరి భూమిహార్లుగానీ తాము కూలికి పోయే పొరుగూళ్ల భూమిహార్లుగానీ తమపైన పెద్ద ఎత్తున దాడికి పాల్పడే వాళ్లు కారని బాతెలోని పేదజనానికి తెలుసు.

పోనీ తామేమయినా వాళ్లను 'రెచ్చగొట్టారా' అంటే అదీ లేదు. పరిసరాలలోని పరాసి, చకియా గ్రామాలలో ఉన్నపాటి ఎం ఎల్ ప్రభావం కూడ బాతెలో లేదు. నిజానికి తమకు నక్సలైట్లతో ఏ సంబంధం లేదని ఈ రోజు బాతె ప్రజలంటున్నారు గానీ అది భయంవల్ల వచ్చిన జాగ్రత్తతో అంటున్న మాట కావొచ్చు. నక్సలైట్ల ప్రాబల్యం ఉన్న గ్రామాలలో

పెరిగిన పద్ధతిలోనే ఈ గ్రామంలో కూడ కూలిరేట్లు పెరిగాయని వాళ్ల మాటలను బట్టే తెలుస్తుంది. అంతేకాక, మధ్య బీహార్ జిల్లాలయిన పాట్నా, జహానాబాద్, గయలలో నక్సలైట్ ఉద్యమం లేవదీస్తున్న మరొక ముఖ్యమైన సమస్య - పోరంబోకు భూముల సమస్య - కూడ ఈ గ్రామంలో లేవదీయడం జరిగిందని గ్రామస్తుల సంభాషణను బట్టి తెలుస్తుంది. అయినప్పటికీ తమ పార్టీలకు బాతె ప్రధాన కేంద్రమేమీ కాదనీ, తమ ఉద్యమంమీద దాడి చేయడమే రణబీర్‌సేన లక్ష్యమయితే బాతెను ఎంచుకోవడం పిరికిపందల చర్య అనీ 'లిబరేషన్' 'పార్టీయూనిటీ'ల నాయకులు బహిరంగ ప్రకటనలు చేసారు.

అదే అసలు విషయం కావచ్చు. ఎంఎల్ పార్టీలు నాయకత్వం వహించిన పోరాటాలవల్ల ఆధిపత్యం, ఆదాయం కోల్పోయిన అగ్రకుల భూస్వాములు, పెత్తందార్లు తమ ఆధిక్యతను పోగొట్టినవారి పైన ఉక్రోషంతో చేసిన దాడిగా బాతెని అర్థం చేసుకోకూడదు. దాడిలో పాల్గొన్నవారు స్వయంగా ఏమీ కోల్పోయి ఉండక పోవచ్చును. ఏదయినా కోల్పోయినా దానికి బాతె గ్రామప్రజలు కారణం కాదు. ఎం ఎల్ పార్టీల రాజకీయ నాయకత్వంలో ఉద్యమించి అగ్రకుల ఆధిక్యతనూ భూమి సంబంధాలలోని అసమానతనూ ఎదిరించడం నేర్చుకుంటున్న దళిత బహుజన పేద ప్రజానీకాన్ని మొత్తంగా హెచ్చరించడానికి, అన్నిరకాల సాంఘిక ఆర్థిక ఆధిపత్యాలను పరిరక్షించే నిర్మాణయుతమైన సాయుధశక్తిగా ముందుకొచ్చిన రణబీర్‌సేన చేసిన దాడిగా దానిని అర్థం చేసుకున్నప్పుడే బాతెని ఎందుకు ఎంచుకున్నారో అర్థమవుతుంది. అటువంటి దాడికి 'బలహీనమైన' గ్రామమే అనువయినది. ఎంఎల్ పార్టీల నిర్మాణం బలంగా ఉన్న గ్రామంపైన దాడి చేస్తే ప్రతిఘటన ఎదురుకావచ్చు. ప్రాణనష్టం జరగవచ్చు. నిజానికి ఇంతకుముందు రణబీర్‌సేన భోజ్‌పూర్ జిల్లాలోనే - ఎం ఎల్ పార్టీల ప్రభావం ప్రస్తుతం బలహీనంగా ఉన్నచోటే - తన బల ప్రదర్శన ఊచకోతల రూపంలో జరిపింది. బాతె గ్రామానికి దాదాపు ఎదురుగా అవతలి ఒడ్డున ఉన్న బతానీటోలాపైన 1996 జూలై 11 నాడు రణబీర్‌సేన దాడిచేసి 19 మందిని చంపింది. భోజ్‌పూర్ జిల్లాలో రణబీర్‌సేన చేతిలో పేదలు ఊచకోతకు గురి అయిన ఇతర గ్రామాలు నసౌర్, నాధి, ఎక్‌వారి (బతానీటోలా లాగా ఈ గ్రామాలు కూడ పహార్ బ్లాక్‌కు - తాలూకాకు - చెందినవి), ఖానేట్ (ఉద్వంత్‌నగర్ బ్లాక్). నసౌర్‌లో ఐదుగురు (22 ఏప్రిల్ 1996), ఎక్‌వారిలో పదమంది (10 ఏప్రిల్ 1997), ఖానేట్‌లో ఐదుగురు (12 డిసెంబర్ 1996) రణబీర్‌సేన చేతిలో చనిపోయారు. మృతులందరూ 'లిబరేషన్' మద్దతుదార్లయిన పేదదళిత బహుజనులే. నాధిలో 5 మే 1996 నాడు లిబరేషన్ సాయుధ దళం నసౌర్ ఊచకోతకు ప్రతీకారంగా దాడిచేసి భూమిహార్ కులానికి చెందిన 8 మంది రైతులను కాల్చి చంపింది. అయితే వీరెవ్వరూ నిజానికి నసౌర్ ఊచకోతలో పాల్గొన్నవారు కారు. వాళ్లు భూమిహార్‌లు, రణబీర్‌సేన మద్దతుదార్లు అయినందుకు ప్రతీకారానికి గురయ్యారు. దీనికి ప్రతీకారంగా 19 మే నాడు రణబీర్‌సేన నాధి గ్రామంలో లిబరేషన్ మద్దతుదార్లు ఉన్న దళితవాడల పైన దాడి చేసి కాల్పులు జరిపింది. లిబరేషన్ కార్యకర్తలు ఎదురుకాల్పులు జరిపారు. అయితే ఈ కాల్పులు జరుగుతుండగా రణబీర్‌సేన వాళ్ళు అందుబాటులో ఉన్న ఇళ్ల దగ్గరికిపోయి ముగ్గురు దళితులను (అందులో ఇద్దరు స్త్రీలు) కాల్చి చంపారు.

1997 డిసెంబర్ 1 నాడు బాతెపైన దాడిచేసి మునుపెన్నడూ లేనంత పెద్దసంఖ్యలో హత్యాకాండకు పాల్పడిన రణబీర్‌సేన 'యోధులు' కూడ భోజ్‌పూర్ జిల్లానుండి సోన్‌నది దాటివచ్చారు. జహానాబాద్ జిల్లాలో తమ మొదటి మారణకాండను ఆ చీకటిరాత్రి నిర్వహించారు. రణబీర్‌సేనకు ఏమంత బలం లేని ప్రాంతంలో బతుకుతున్నాము కదా అని ఏ ప్రత్యేకమైన జాగ్రత్తలూ తీసుకోకుండ జీవితం వెళ్లదీస్తున్న బాతె గ్రామస్తులపైన పడ్డారు. చంపాలన్న లక్ష్యమే తప్ప ఫలానావాళ్లను చంపాలన్న ఉద్దేశం హంతకులకు లేదు. బాతె గ్రామంలోని ఒక టోలా మీద పడ్డారు. దాని పేరు బటన్‌బీగా టోలా. అందులో ఉన్నవారందరూ ఎస్.సి బి.సి కులాలవారే. రజ్‌వార్, పాశ్వాన్, చమార్, పాశి, నాయి (ఎస్.సి), కోయెరి, మల్లా (బిసి) కులాలవారు. పైన చెప్పినట్టు ఈ గ్రామం 'లిబరేషన్'కు గానీ 'పార్టీయూనిటీ'కి గానీ పెద్దకేంద్రం కాదు గానీ ఆ పార్టీల పేదరైతాంగ పోరాటాల ప్రభావం ఉంది. పైగా బీహార్‌లో ఏ ప్రాంతంలోనయినా ఆ పార్టీల సామాజిక పునాది ఉండేది ఈ కుల-వర్గాల

## పాట్నా జిల్లాలో

*భోజ్‌పూర్ జిల్లాలో బలమైన పునాది ఏర్పరచుకున్న రణబీర్‌సేన 1997 నుండి పాట్నా జిల్లాలోకి కూడ ప్రవేశించింది. అయితే అక్కడ ఇంకా ఆధిపత్యం నెలకొల్పలేదు. 'లిబరేషన్', 'పార్టీ యూనిటీ'లతో ఘర్షణ పడుతూ ఉంది. 1997 ఫిబ్రవరి 1 నాడు 'పార్టీయూనిటీ' సాయుధ దళ సభ్యులు రణబీర్‌సేనతో సంబంధాలున్నట్టు తాము అనుమానించిన నలుగురు భూమిహార్‌లను జానీపురా (పాలీగంజ్ బ్లాక్) గ్రామ చేలలో కాల్చి చంపారు. ఒక బ్రాహ్మణ కులస్తుడి చేయి తెగనరికారు. భూమిహార్లు తరువాత పోలీసులను వెంటబెట్టుకొచ్చి గ్రామ దళితుల పైన చాలా దౌర్జన్యాలకు పాల్పడ్డారు కానీ ఎవ్వరినీ చంపలేదు. అయితే ఆ తరువాత రణబీర్‌సేన 'ఈ సంవత్సరం దళితుల రక్తంతో హోలీ ఆడుకుంటాం' అని ప్రకటించింది. హోలీ తరువాత రోజు (23 మార్చినాడు) హైబస్‌పూర్ (బిక్రంబ్లాక్)లో రణబీర్‌సేన పదిమంది దళితులను కాల్చి చంపింది. వీళ్ళు 'పార్టీయూనిటీ' మద్దతుదార్లన్న ఆధారమేమీ లేదు. దీనికి ప్రతీకారంగా 'పార్టీ యూనిటీ' 21 ఏప్రిల్ నాడు రాఘోపూర్ (బిహ్‌తా బ్లాక్)లో ఆరుగురు భూమిహార్‌లను కాల్చి చంపింది. వాళ్లు భూమిహార్లయి నందుకే చంపినట్టున్నారు తప్ప ఆ గ్రామం రణబీర్‌సేనకు కేంద్రమేమీ కాదని పరిశీలకుల అభిప్రాయం. ఈ హత్యాకాండకు పాల్పడిన దళాన్ని పోలీసులు తరిమారు. ఇండో (మసౌర్హి బ్లాక్) గ్రామం దగ్గర ఇరుపక్షాలకూ జరిగిన ఎదురుకాల్పులలో ఒక దళసభ్యుడు చనిపోయాడు. మరొక ఐదుగురు తుపాకులు పారేసి సరెండర్ కాగా పోలీసులు వారిని పక్కనే ఉన్న పున్‌పున్‌నది దాటించి దారిలో ఇద్దరినీ, నదిదాటిన తరువాత మిగిలిన ముగ్గురినీ కాల్చి చంపారు.*

లోనే. ఆ సామాజిక పునాదిని టెర్రరైజ్ చేయడం రణబీర్‌సేన లక్ష్యం. దానికి భోజ్‌పూర్‌కు ఆవల సోన్‌నది ఒడ్డున అమాయకంగా బతుకుతున్న బాతె గ్రామంలోని బటన్‌బీగా టోలా చాలా అమవయిన టార్గెట్‌గా కనిపించింది.

రాత్రి 9 గంటలకు - టోలా నిద్రకు ఉపక్రమిస్తుండగా - దుండగులు పడవలలో సోన్‌నది దాటారు. నదిలో కొందరు బెస్తవాళ్లు (మల్లా కులస్తులు) ఇంకా తిరుగుతున్నారు. వాళ్లు అలజడి చేస్తారేమోనని దుండగులు వాళ్లను (అయిదుగురిని) కత్తులతో నరికి చంపారు. ఆ విధంగా సాక్ష్యాలు లేకుండ చేసుకొని బాతె గ్రామం ఒడ్డుకు చేరుకొని ఒక్కసారిగా 'తల్వార్‌లు బందూక్‌లు' (కత్తులు,తుపాకులు) తీసుకొని బటన్‌బీగా టోలాపైన పడ్డారు. దుండగులు దాదాపు 200 లేక 250 మంది ఉన్నారని అంచనా. ఆ సమయంలో వర్షం పడుతుండడం వల్ల వాళ్లు ఇళ్లమీదికి వచ్చేదాకా జనానికి ఏమీ తెలీలేదు. వాళ్లు గుంపులుగా విడిపోయి కనిపించిన ఇళ్లలోకి దూరి కత్తులతో నరుకుతూ తుపాకులతో కాల్చుతూ పోయారు. 14 ఇళ్లలో దూరి మొత్తం 58 మందిని చంపారు. నదిలో నరికి చంపిన బెస్తలతో కలుపుకొని మొత్తం హతుల సంఖ్య 63. గ్రామంలో చంపినవారిలో కూడ మల్లా(బెస్త) కులస్తులు చాలామంది ఉన్నారు. 58 మందిలో బెస్తలు 18 మంది, కోయెరీలు అయిదుగురు. మిగిలిన 35 మంది దళితులు. చనిపోయిన వారిలో పసిపిల్లలు ఏడుగురున్నారు. (ఛోటెలాల్-1సం, అనితాకుమారి -3సం, అనుజ్‌కుమార్-4సం, సవితాకుమారి-5సం, కుమార్‌పాశ్వాన్-6సం, ఉమానాధ్ చౌదరి-8సం, అమర్‌పాశ్వాన్-8సం). వయసుమీరిన వారు (60కి పైబడినవారు) 9 మంది ఉన్నారు. అందరికంటె పెద్దది 70 సంవత్సరాల భూనీదేవి. 58 మందిలో 22 మంది స్త్రీలు, ఆడపిల్లలు. ఇది ఎంత విచ్చలవిడి మారణకాండో చెప్పడానికి ఇంతకంటె ఆధారాలు అక్కర లేదు. బహుశ హంతకులకు తాము చంపుతున్నవారిలో ఏ ఒక్కరి పేరు, రూపురేఖలు కూడ తెలియవేమో. ఇది ఒట్టి టెర్రర్ తప్ప కనీసం తమకు జరిగిన ఏదో నష్టానికి తీర్చుకున్న ప్రతీకారం కూడ కాదు. అయితే దళితులు, కూలినాలి జనం ఆత్మగౌరవంతో లేచి నిలబడడం, తమకు న్యాయం జరగాలని నినదించడం - ఇదే భూమిహార్‌లకూ బ్రాహ్మణులకూ రాజ్‌పుట్‌లకూ 'నష్టం' చేసిందనుకుంటే ఆ 'నష్టానికి' ఇది ప్రతీకారమే. ఆ రకమైన ప్రతీకారానికి ఫలానా కార్యకర్త, ఫలానా ఉద్యమకారుడు గురికావలసిన అవసరమేముంది? దళితులెవరయినా గురికావచ్చు, కూలివాళ్లెవరయినా గురికావచ్చు. దీనిని పశుత్వం అనీ మృగప్రాయం అనీ అనడం నోరులేని జంతుజాతిని అవమానపరచడం అవుతుంది. పెత్తనం, ఆధిపత్యం, డబ్బు తలకెక్కిన మనుషులు మాత్రమే ఇంత విచక్షణా రహితంగా చంపగలరు. వాళ్లు ఇళ్ల తలుపులు తోసుకొని కత్తులతో బందూకులతో ఇళ్లలోకి ప్రవేశిస్తుంటే మొదటిక్షణంలో చూసినవాళ్లు మాత్రమే వెనుక తలుపో పక్క తలుపో (అటువంటివొకటి ఆ దరిద్రుల ఇళ్లకుంటే) తీసుకొని తప్పించుకోగలిగారు. లేదా చీకటిమూలలలో (బీహార్‌లోని అనేక గ్రామాలలాగా బాతెకి కరెంటు కూడ లేదు) దాక్కొని తమ వాళ్లను ఊచకోత కోస్తుంటే నిరుత్తరులయి చూస్తూ ఉండిపోయారు. 'ప్రతిఘటించే ప్రయత్నం చేసారా?' అని అడిగితే (అడుగుతుంటే మనకే సిగ్గనిపిస్తుంది) 'ఇదిగో ఇక్కడున్నాము మమ్మల్ని కూడ చంపండి అని ఆహ్వానించడం తప్ప దానివలన ప్రయోజనం ఏముంటుంది' అని సగం ఏడుస్తూ సగం వివరిస్తూ వారు జవాబు చెప్పున్నారు.


స్త్రీలను చంపేముందు రేప్ చేసారని పాట్నాలో మా బృందంతో ఒకరిద్దరన్నారు గానీ బాతెకి పోయిన తరువాత అది నిజం కాదని తెలిసింది. వాళ్లకు తాము చంపుతున్నది స్త్రీలనా పురుషులనా పెద్దలనా పిల్లలనా అని తెలిసిందని కూడ అనుకోలేము. కళ్ల ఎదుట కనిపించిన ఇళ్లలోకి దౌర్జన్యంగా చొరబడ్డారు. కళ్ల ఎదుట కనిపించిన వాళ్లను నరికి, కాల్చి చంపారు. శరవేగంగా 'పని' ముగించుకొని సోన్‌నది దాటి భోజ్‌పూర్ జిల్లావైపు వెళ్లిపోయారు.

తెల్లవారిన తరువాత గానీ జరిగిన దారుణం బయటి ప్రపంచానికి తెలియదు. ఆ తరువాత బీహార్ రాష్ట్రప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా విమర్శను ఎదుర్కొంది. ప్రైవేట్ సైన్యాలు ఆయుధాలు పట్టుకొని తిరుగుతూ విచ్చలవిడిగా హత్యాకాండకు పాల్పడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని అందరూ విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు యదావిధిగా డిమాండ్ చేసాయి. ఈ గొడవ వల్ల రణబీర్‌సేనకు వచ్చిన హాని ఏమీలేదు గానీ బాతె మృతుల కుటుంబాలకు కొంత పునరావాసం లభించింది. చనిపోయినవారి కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒక పక్కా ఇల్లు మంజూరయ్యాయి.(14లో 4 కుటుంబాలు మొత్తంగా తుడిచిపెట్టుకు పోయాయి కాబట్టి ఈ పునరావాసం ఎవరు తీసుకుంటారన్న సమస్య కూడ వచ్చింది). గృహ నిర్మాణానికి సంబంధించిన పని చకచకా సాగుతూ ఉంది. మృతుల స్మృతిలో అదే టోలాలో స్తూపం నిర్మిస్తామని 'లిబరేషన్' పార్టీయేకాక, జనతాదళ్, రాష్ట్రీయ జనతాదళ్ (రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ) కూడ ప్రకటించాయి. లిబరేషన్‌వాళ్లు ఇప్పటికే స్తూపం కట్టారు. మిగిలినవాళ్లు కూడ కడతారేమో.

బాతెకి ప్రతీకారంగా 'లిబరేషన్'వాళ్లు ఈ సంవత్సరం జనవరి 9న చోరమ్‌లో 9 మందిని చంపారని చెప్పాము. ఆ గ్రామంలో 'లిబరేషన్' పార్టీ ప్రభావం చాలా ఉంది. ఆ ఊరిలోని సాగుభూమిలో ఎక్కువ భాగం (2200 బీగాలలో 1700 బీగాలు) భూమిహార్లవే. పేదలు,దళితులు మాత్రం అత్యధికంగా 'లిబరేషన్' అనుయాయులే. వాళ్లు కూలిరేట్లు పెంచుకున్నారు. రాజకీయంగా భూమిహార్ల ఆధిపత్యాన్ని విజయవంతంగా ప్రశ్నించారు. కొంతకాలంగా 8 మంది భూమిహార్లపైన పూర్తి సాంఘిక బహిష్కరణ పెట్టారు. ఆ ఊరి భూమిహార్లు బాతె ఊచకోతలో పాల్గొన్నారన్న ఆరోపణ లేదు. వారికి రణబీర్‌సేనతో లోలోపల సంబంధాలుంటే ఉండవచ్చును గానీ చోరమ్ 'సేన'కు కేంద్రమేమీ కాదు. ఆ మాటకొస్తే అర్వాల్ బ్లాక్‌లోని ఏ ఊరూ రణబీర్‌సేనకు పెద్ద బలమైన కేంద్రం కాదు. జనవరి 9న ఒక భూమిహార్ కులస్తుడు చనిపోగా ఆ కులంవారు 15 మంది (వారితో పాటు ఒక బ్రాహ్మణ కులస్తుడు కూడ ఉన్నాడు) అతనికి అంత్యక్రియలు జరిపి జీపులో వెనక్కి వస్తున్నారు. అంతమంది ఒకే జీపులో వస్తున్నారని తెలిసిన 'లిబరేషన్' కార్యకర్తలు ఔరంగాబాద్-పాట్నా రహదారి నుండి చోరమ్‌కు వచ్చే కచ్చారోడ్డు పైన కాపలా కాసి జీపును అటకాయించి కాల్పులు జరిపారు. పారిపోయినవారు పారిపోగా 9 మంది చనిపోయారు.

వారందరూ 1 నుండి 10 బీగాలు (10 బీగాలంటే 6.2 ఎకరాలు) భూమి ఉన్న చిన్నరైతులే.

బాతె హంతకులుగా ఇప్పటికి 47 మందిని గుర్తించారనీ వారిలో 16 మందిని తొలిదినాలలోనే జహానాబాద్ జిల్లా పోలీసులు అరెస్టు చేసారనీ ఆ తరువాత ఆ కేసు నేరపరిశోధన రాష్ట్ర సిఐడికి చెందిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (ఎస్ఐటి) తీసుకుందనీ, బహుశా ఈపాటికి అందరినీ అరెస్టు చేసి ఉండవచ్చుననీ జహానాబాద్ జిల్లా ఎస్‌పి డాక్టర్ మన్మోహన్ సింగ్ (ఎం ఎ,పిహెచ్‌డి) అంటారు. రణబీర్‌సేనకు చెందినవారి నుండి 16 లైసెన్స్ తుపాకులు స్వాధీనం చేసుకున్నామనీ వాళ్ల లైసెన్స్‌లు రద్దు చేయమని ప్రభుత్వానికి రికమెండ్ చేయడం ఉచితంగా ఉంటుందో లేదో విచారించడానికి ఒక కమిటీ వేసామనీ అంటారు. లైసెన్స్‌డ్ తుపాకులతో 'సేన'లు వడవవని అందరికీ తెలుసును కాబట్టి లైసెన్స్‌లేని వాటి సంగతేమిటని అడిగితే నవ్వుతూ హిందీలోకి దిగి అక్బర్-బీర్బల్ కథ ఒకటి చెప్పి 'మీ నెత్తిమీద వెంట్రుకలెన్ని ఉన్నాయో అన్ని ఉన్నాయి' అంటూ



చమత్కారిస్తాడు. ఇంకొంచం గట్టిగా మాట్లాడితే కోసగించుకుని 'నన్నయితే ఇన్ని ప్రశ్నలడుగుతారు గానీ వాళ్లను-అంటే నక్సలైట్లనూ రణబీర్‌సేననూ - ప్రశ్నించగలరా' అని దబాయించాలని చూస్తాడు. అట్లా మాట్లాడదలుచుకుంటే నువ్వు కూడ ఖాకీబట్టలు తీసేసి అడవులలోకి పోమ్మనవచ్చును గానీ అది నిష్ఫలమైన సంవాదం కాబట్టి సెలవు తీసుకోవడం ఉత్తమమని భావించాము. ఆయన చేసిన ఒక సూచనను మాత్రం ప్రస్తావించాలి. 'రణబీర్‌సేనను కలుస్తారా? నది ఒడ్డున కచ్చారోడ్లలో 30 కిమీలు నడవడానికి సిద్ధంగా ఉంటే ఏర్పాటు చేస్తాను' అన్నాడు. బీహార్‌లో కచ్చారోడ్లు చూడడానికి సోన్ నదీతీరానికి పోనక్కరలేదు. రెండు మూడు హైవేలు మినహాయిస్తే ఉన్నవన్నీ కచ్చారోడ్లే. అయినా టైంలేక మేము తిరస్కరించాము. అయితే గమనించదగ్గ విషయం ఏమిటంటే ఒక పోలీసు అధికారిగా ఆ హంతకసేనతో ములాఖత్ ఏర్పాటు చేస్తాననడానికి ఆయన సిగ్గుపడలేదు. మాకు ఎట్టెట్లుగా తోస్తుందేమోనని కూడ అనుకోలేదు.

బీహార్‌లో సామాజిక సంఘర్షణల నుండి రాజ్యం కొంతమేరకు (పూర్తిగా కాకున్నా) పక్కకు తప్పుకుందనేది సత్యం. ఏ మేరకు రాజ్యం జోక్యం చేసుకుంటూ ఉందో ఏ రూపంలో చేసుకుంటూ ఉందో దిగువ చూద్దాం. కానీ దిగువ వర్గాల-కులాల ప్రజలు ఎక్కువగా భయపడేది ఆధిపత్యకులాల సేనలకే తప్ప పోలీసులకు కాదు. జహానాబాద్ జిల్లాలోని మకర్‌పూర్ అనే గ్రామంలో ఈ జనవరి 6వ తేదీన పోలీసులు మఫ్టీలో దాడి చేయగా వాళ్లను చూసి రణబీర్‌సేన అనుకొని జనం పారిపోయారు. పారిపోవడం చూసి వాళ్లు నక్సలైట్లనుకొని పోలీసులు వెంటపడి తరిమి కాల్పులు జరిపారు. ఆ గొడవలో ఆ గ్రామ ముఖియా కొడుకు కాలికి తూటా తగిలింది. ఈ సంఘటన గురించి ఆ గ్రామప్రజలతో మాట్లాడినప్పుడు 'వాళ్లు రణబీర్‌సేన అనుకొని మేము పారిపోయాము గానీ పోలీసులనుకుంటే మేమెందుకు పారిపోతాం?' అన్నారు. నిజానికి ఆ సమయంలో అక్కడ ఒకరిద్దరు దళసభ్యులు ఉన్నట్టున్నారు. అయినప్పటికీ దాడి చేస్తున్నది పోలీసులే ననుకుంటే ఆ యిద్దరినీ తప్పించి జనం నిబ్బరంగా ఉందురేమో. రణబీర్‌సేన అనుకొని పరుగు లంకించుకున్నారు. పౌరహక్కుల బృందం జీపును దూరం నుండి చూసి కూడ రణబీర్‌సేన అయి ఉండవచ్చునని చాలా గ్రామాలలో జనం (ముఖ్యంగా యువకులు) కొంతసేపు తప్పుకొని రణబీర్‌సేన కాదని నిర్ధారించుకున్న తరువాతే మా దగ్గరకు వచ్చారు.

## బాతె ఎందుకు జరిగింది?

బీహార్‌లోని సామాజిక ఘర్షణలో నక్సలైట్ పార్టీలకూ వివిధ సేనలకూ మధ్యనున్న సాయుధ ఘర్షణ ఒక ముఖ్యఘట్టం. ఈ సేనలన్నీ కులం ప్రాతిపదికన ఏర్పడినవే. బీహార్ గ్రామీణ ప్రాంతాలలో భూస్వాములు, పెద్దరైతులు లేదా సాధారణ రైతులయినా కులం ప్రాతిపదికన సంఘటితంగా ఉన్నచోట ఆ కులపెత్తందార్లు తమ

ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి ఒకప్పుడు దుడ్డుకర్రలు పట్టుకున్న ముఠాలను పోషించేవారు. ఆ కర్ర 'లాఠీ'. దానిని పట్టుకొని పెత్తనం చేసే ఈ ముఠాలు 'లథేడ్'లు. గ్రామంలో భూస్వామి పెత్తనాన్ని లేక ఆధిపత్య స్థానంలో ఉన్న కులం పెత్తనాన్ని కింది కులవర్గాలకు చెందిన వారెవరయినా ప్రశ్నించే సాహసం చేస్తే ఈ లథేడ్‌లు వారి పనిపట్టేవారు. ఇక్కడ ఆధిపత్యం ఏకసమయంలో కులానికీ ఆర్థికానికీ సంబంధించినది. ప్రశ్నించబడేది కూడ అదే. అయితే ఆధిపత్యం-ప్రతిఘటన రెండు కోణాలలోనూ ఉన్నప్పటికీ దానిని వ్యక్తం చేసే రాజకీయ నుడికారంలో కులమే ప్రధాన అంశం. మొత్తంగా బీహార్ రాజకీయాల నుడికారమే కులపరమైనది. కమ్యూనిస్టు పార్టీలు అంతకంటే భిన్నమైన నుడికారాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నం చేసినప్పటికీ కుల ఆధిపత్యాన్ని కేంద్రంగా తీసుకొని మాట్లాడడమే వారి ప్రాబల్యప్రాంతాలలో కూడ ప్రజల అలవాటు. బీహార్‌లో నక్సలైట్ ఉద్యమం ఆవిర్భావ తొలి ఘట్టాలలో ఒకటిగా భావించే ఒక పెద్ద కాగడాల ఊరేగింపు 1970 ఏప్రిల్4న ఆరా పట్టణంలో (ప్రస్తుత భోజ్‌పూర్ జిల్లా కేంద్రం) జరిగింది. ఆ ఊరేగింపు ఇచ్చిన ప్రధాననినాదం 'హరిజనిస్తాన్ కొట్లాడి సాధిస్తాం' (హరిజనిస్తాన్ లడ్‌కే లేంగే). అందరు పరిశోధకులూ గమనించిన విషయం ఏమిటంటే పార్టీల కార్యకర్తల పరిభాష ఏమైనా, ఉద్యమాలలో ఉన్న ప్రజలు తమ పోరాటాన్ని 'ఇజ్జత్‌కీ లడాయి' అని వర్ణిస్తారు. ఇజ్జత్ అంటే మానమర్యాదలు, గౌరవం అని అర్థం. నిజానికి నక్సలైట్ పార్టీల నేతృత్వంలో జరిగే పోరాటాలలో భూమి, కూలిరేట్లు, సామాజిక గౌరవం, రాజకీయ స్వేచ్ఛ, సమాన ప్రతిపత్తి తదితర అంశాలన్నీ కలగలిసి ఉన్నాయి. ఆ పార్టీల రిపోర్టులలోనూ మేధావుల విశ్లేషణలోనూ భూమి, కూలిరేట్లు వంటి విషయాలకు కేంద్రస్థానం ఇవ్వడం జరుగుతుంది. కానీ జనం మాత్రం అన్ని అంశాలనూ కలిపి 'ఇజ్జత్' అంటారు. సంప్రదాయకంగా హైందవ సమాజంలోని సామాజిక ఆర్థిక వ్యవస్థలో 'ఇజ్జత్' అవేదాన్ని నిరాకరించడమే ఆధిపత్యానికి సూచికగా, సంకేతంగా ఉండింది. అన్నిరకాల ( ఆర్థిక, సాంఘిక) లేమికీ ఈ నిరాకరణ ఒక సింబల్.

తిరుగుబాటు చేస్తున్నవారు భూమి కోసం కొట్లాడినా కూలీ రేట్లకోసం కొట్లాడినా సామాజిక గౌరవం కోసం కొట్లాడినా సమాన సాంఘిక ప్రతిపత్తికోసం కొట్లాడినా రాజకీయ స్వేచ్ఛకోసం కొట్లాడినా వాళ్లు 'నువ్వెంతో నేనంతే' అనే ఇజ్జత్‌ను కోరుకుంటారు. నక్సలైట్ పార్టీల నాయకత్వంలోనూ ఇతర రాజకీయ సంస్థల నాయకత్వంలోనూ ఏ పార్టీ లేకుండ గ్రామస్థాయిలో జరిగే ఘర్షణలలోనూ పేద-దళిత ప్రజలు వివిధ డిమాండ్లతో 'ఇజ్జత్' కోసం పోరాటాలు చేసారు, చేస్తున్నారు. పోరాటాలను మించి ఆ చైతన్యం బీహార్ గ్రామాలలో విస్తరించింది. ఈ కోరికను కేవలం భూస్వాములే కాదు, కులం రీత్యా ఇతరులకు ఇజ్జత్ నిరాకరించే ఆధికత్యలో ఉన్న వారందరూ నిరసిస్తారు. వారు ఒకటై ప్రతిఘటిస్తారు. బీహార్ సంప్రదాయంలో ఈ అణచివేత భౌతిక బలప్రయోగంతో జరిగేది. లథేడ్‌ల లాఠీల ప్రయోగం ఇందులో ముఖ్యఅంశం. దళిత-పేదల తరఫున పనిచేపే ఉద్యమాల ఆయుధబలం పెరిగేకొద్దీ ఆధిపత్యశక్తుల ఆయుధబలమూ పెరిగింది. లథేడ్‌ల స్థానంలో సేనలొచ్చాయి. లాఠీల స్థానంలో తుపాకులొచ్చాయి. కానీ సంప్రదాయక తర్కం ప్రకారం అవి కులం ప్రాతిపదికన తయారయ్యాయి. అంటే అర్థం ఆయా కులాలకు చెందిన వారందరూ ఆ సేనలలో భాగమని కాదు. కావచ్చు కాకపోవచ్చు. కానీ సేనల సాంఘిక ప్రాతిపదిక కులమే. అందులో నాయకత్వస్థానంలో భూస్వాములు ఉండవచ్చు (సాధారణ రైతులు కూడ ఉండవచ్చు). కానీ ఈ సేనల కాల్బలం ఎక్కువగా మామూలు రైతులే. అణిగిమణిగి పడి ఉండవలసినవారు 'ఇజ్జత్' అంటూ ముందుకు రావడాన్ని - దానితో పాటు కూలిరేట్ల పెంపుదల కోరడాన్ని - ప్రభుత్వ భూములు తమకే ఇవ్వాలని కోరడాన్ని - సహించలేని కుల పెత్తందార్లయిన రైతులే.

1980లలో భూమిహార్ల బ్రహ్మర్షిసేన గయ జిల్లాలో ఏర్పడింది.(భూమిహార్లు తమను తాము బ్రాహ్మణులుగా భావిస్తారు- బ్రాహ్మణులు ఒప్పుకోకపోయినా- అందువల్ల వాళ్లకు సంబంధించిన పేర్లలో బ్రాహ్మణధ్వని చాలా ఉంటుంది). నక్సలైట్‌ల ఎదురుదాడిలో అది ఎక్కువకాలం నిలవలేకపోయింది. 1990లలో గయ, జహానాబాద్ జిల్లాలలో మళ్లీ భూమిహార్ల సేనగానే సవర్ణ లిబరేషన్ ఫ్రంట్ ఏర్పడింది. అది కూడ బలహీనమైపోయిన తరుణంలో ఇప్పుడు రణబీర్‌సేన పుట్టుకొచ్చింది. రణబీర్‌సేన ఈ మధ్యకాలంలో రాజపుత్రులను కూడ ఆకర్షిస్తున్నట్టు వినికిడి. రాజపుత్రులకు తమ స్వంతసేన లేదా అంటే పలమౌ జిల్లాలో సన్‌లైట్‌సేన కొంతకాలం పని చేసింది.


యాదవులు, కూర్మిలు మొదలయిన వెనుకబడిన కులాలు అగ్రకుల ఆధిక్యత వున్న గ్రామాలలో వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడం, నక్సలైట్ పార్టీలకు సన్నిహితంగా వుండడం కద్దు. యాదవులే ప్రధానంగా నక్సలైట్లుగా భావించబడే గ్రామాలున్నాయి. అయితే ఈ కులాలే ప్రధాన రైతాంగంగా వున్నచోట్ల నక్సలైట్ వుద్యమానికి ఆ కులస్తులే శత్రువులు అయ్యారు. అటువంటి చోట్ల యాదవ కులస్తులు, కూర్మి కులస్తులు కూడ నక్సలైట్లతో తలపడడానికీ నక్సలైట్లతో వున్న దళిత ప్రజానీకాన్ని అణచివేయడానికీ సాయుధ సేనలు తయారు చేసుకున్నారు. పాట్నా, నలందా జిల్లాలలో యాదవుల లోరిక్ సేన; పాట్నా, జహానాబాద్ జిల్లాలలో కూర్మీల భూమిసేన ఈ విధంగానే ఏర్పడ్డాయి.

అయితే నక్సలైట్ల ఎదురుదాడిలో ఈ సేనలన్నీ దాదాపు స్తబ్దం అయిపోయినట్టే. ఒక్క రణబీర్‌సేన మాత్రమే ప్రస్తుతం 'ఆక్టివ్'గా వుంది. నక్సలైట్ల ప్రాబల్యం వున్న గ్రామాలలో వారి వెనుకవుండే దళిత-పేద ప్రజానీకం ఎక్కువగా భయపడేది ఈ సేనలకేగాని పోలీసులకు కాదు. పోలీసులు అసలే జోక్యం చేసుకోరని కాదు. చేసుకుంటుంటారు. అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు, చిత్రహింసలు, ఇళ్ల విధ్వంసం జరుగుతూనే వుంటుంది. కానీ తెలంగాణతో పోల్చుకుంటే తక్కువే. ఎక్కువ అణచివేత సేనలనుండే వస్తుంది. పోనీ 'వాళ్లూవాళ్లూ కొట్టుకుంటున్నార'ని పోలీసు యంత్రాంగమేమయినా నిష్పాక్షికంగా చట్టాన్ని ఇద్దరికీ వర్తింపజేస్తుందా అంటే అదేమీ లేదు. 'సేనల' కార్యకర్తలను కూడ అప్పుడప్పుడు అరెస్టు చేస్తారు, కేసులు పెడతారు. కానీ పోలీసులు ప్రధానంగా దృష్టి పెట్టేది - దృష్టి పెట్టిన మేరకు - నక్సలైట్లపైనా వారి సానుభూతిపరులపైనా. సేనల దాడులను అరికట్టడానికి పోలీసులు పెద్దగా చర్యలు తీసుకున్నట్టు దాఖలాలు లేవుగానీ ఆ దాడులు జరిగిన తరువాత ఇవతలి వైపునుండి ఎదురు

వారందరూ 1 నుండి 10 బీగాలు (10 బీగాలంటే 6.2 ఎకరాలు) భూమి ఉన్న చిన్నరైతులే.

బాతె హంతకులుగా ఇప్పటికి 47 మందిని గుర్తించారనీ వారిలో 16 మందిని తొలిదినాలలోనే జహానాబాద్ జిల్లా పోలీసులు అరెస్టు చేసారనీ ఆ తరువాత ఆ కేసు నేరపరిశోధన రాష్ట్ర సిఐడికి చెందిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (ఎస్ఐటి) తీసుకుందనీ, బహుశా ఈపాటికి అందరినీ అరెస్టు చేసి ఉండవచ్చుననీ జహానాబాద్ జిల్లా ఎస్‌పి డాక్టర్ మన్మోహన్ సింగ్ (ఎం ఎ,పిహెచ్‌డి) అంటారు. రణబీర్‌సేనకు చెందినవారి నుండి 16 లైసెన్స్ తుపాకులు స్వాధీనం చేసుకున్నామనీ వాళ్ల లైసెన్స్‌లు రద్దు చేయమని ప్రభుత్వానికి రికమెండ్ చేయడం ఉచితంగా ఉంటుందో లేదో విచారించడానికి ఒక కమిటీ వేసామనీ అంటారు. లైసెన్స్‌డ్ తుపాకులతో 'సేన'లు నడవవని అందరికీ తెలుసును కాబట్టి లైసెన్స్‌లేని వాటి సంగతేమిటని అడిగితే నవ్వుతూ హిందీలోకి దిగి అక్బర్- బీర్బల్ కథ ఒకటి చెప్పి 'మీ నెత్తిమీద వెంట్రుకలెన్ని ఉన్నాయో అన్ని ఉన్నాయి' అంటూ చమత్కరిస్తాడు. ఇంకొంచం గట్టిగా మాట్లాడితే కోపగించుకుని 'నన్నయితే ఇన్ని ప్రశ్నలడుగుతారు గానీ వాళ్లను- అంటే నక్సలైట్లనూ రణబీర్‌సేననూ - ప్రశ్నించగలరా' అని దబాయించాలని చూస్తాడు. అట్లా మాట్లాడదలచుకుంటే నువ్వు కూడ ఖాకీబట్టలు తీసేసి అడవులలోకి పొమ్మనవచ్చును గానీ అది నిష్ఫలమైన సంవాదం కాబట్టి సెలవు తీసుకోవడం ఉత్తమమని భావించాము. ఆయన చేసిన ఒక సూచనను మాత్రం ప్రస్తావించాలి. 'రణబీర్‌సేనను కలుస్తారా? నది ఒడ్డున కచ్చారోడ్లలో 30 కిమీలు నడవడానికి సిద్ధంగా ఉంటే ఏర్పాటు చేస్తామ' అన్నాడు. బీహార్‌లో కచ్చారోడ్లు చూడడానికి సోన్ నదీతీరానికి పోనక్కరలేదు. రెండు మూడు హైవేలు మినహాయిస్తే ఉన్నవన్నీ కచ్చారోడ్లే. అయినా టైంలేక మేము తిరస్కరించాము. అయితే గమనించదగ్గ విషయం ఏమిటంటే ఒక పోలీసు అధికారిగా ఆ హంతకసేనతో ములాఖత్ ఏర్పాటు చేస్తాననడానికి ఆయన సిగ్గుపడలేదు. మాకు ఎట్టుట్లుగా తోస్తుందేమోనని కూడ అనుకోలేదు.

బీహార్‌లో సామాజిక సంఘర్షణల మండి రాజ్యం కొంతమేరకు (పూర్తిగా కాకున్నా) పక్కకు తప్పుకుందనేది సత్యం. ఏ మేరకు రాజ్యం జోక్యం చేసుకుంటూ ఉందో ఏ రూపంలో చేసుకుంటూ ఉందో దిగువ చూద్దాం. కానీ దిగువ వర్గాల- కులాల ప్రజలు ఎక్కువగా భయపడేది ఆధిపత్యకులాల సేనలకే తప్ప పోలీసులకు కాదు. జహానాబాద్ జిల్లాలోని మకర్‌పూర్ అనే గ్రామంలో ఈ జనవరి 6వ తేదీన పోలీసులు మఫ్టీలో దాడి చేయగా వాళ్లను చూసి రణబీర్‌సేన అనుకొని జనం పారిపోయారు. పారిపోవడం చూసి వాళ్లు నక్సలైట్లనుకొని పోలీసులు వెంటపడి తరిమి కాల్పులు జరిపారు. ఆ గొడవలో ఆ గ్రామ ముఖియా కొడుకు కాలికి తూటా తగిలింది. ఈ సంఘటన గురించి ఆ గ్రామప్రజలతో మాట్లాడినప్పుడు 'వాళ్లు రణబీర్‌సేన అనుకొని మేము పారిపోయాము గానీ పోలీసులనుకుంటే మేమెందుకు పారిపోతాం?' అన్నారు. నిజానికి ఆ సమయంలో అక్కడ ఒకరిద్దరు దళసభ్యులు ఉన్నట్టున్నారు.



అయినప్పటికీ దాడి చేస్తున్నది పోలీసులే ననుకుంటే ఆ యిద్దరినీ తప్పించి జనం నిబ్బరంగా ఉందురేమో. రణబీర్‌సేన అనుకొని పరుగు లంకించుకున్నారు. పౌరహక్కుల బృందం జీపును దూరం నుండి చూసి కూడ రణబీర్‌సేన అయి ఉండవచ్చునని చాలా గ్రామాలలో జనం (ముఖ్యంగా యువకులు) కొంతసేపు తప్పుకొని రణబీర్‌సేన కాదని నిర్ధారించుకున్న తరువాతే మా దగ్గరకు వచ్చారు.

## బాతె ఎందుకు జరిగింది?

బీహార్‌లోని సామాజిక ఘర్షణలో నక్సలైట్ పార్టీలకూ వివిధ సేనలకూ మధ్యనున్న సాయుధ ఘర్షణ ఒక ముఖ్యఘట్టం. ఈ సేనలన్నీ కులం ప్రాతిపదికన ఏర్పడినవే. బీహార్ గ్రామీణ ప్రాంతాలలో భూస్వాములు, పెద్దరైతులు లేదా సాధారణ రైతులయినా కులం ప్రాతిపదికన సంఘటితంగా ఉన్నచోట ఆ కులపెత్తందార్లు తమ

ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి ఒకప్పుడు దుడ్డుకర్రలు పట్టుకున్న ముఠాలను పోషించేవారు. ఆ కర్ర 'లాఠీ'. దానిని పట్టుకొని పెత్తవం చేసే ఈ ముఠాలు 'లఠేడ్'లు. గ్రామంలో భూస్వామి పెత్తనాన్ని లేక ఆధిపత్య స్థానంలో ఉన్న కులం పెత్తనాన్ని కింది కులవర్గాలకు చెందిన వారెవరయినా ప్రశ్నించే సాహసం చేస్తే ఈ లఠేడ్‌లు వారి పనిపట్టేవారు. ఇక్కడ ఆధిపత్యం ఏకసమయంలో కులానికీ ఆర్థికానికీ సంబంధించినది. ప్రశ్నించబడేది కూడ అదే. అయితే ఆధిపత్యం-ప్రతిఘటన రెండు కోణాలలోనూ ఉన్నప్పటికీ దానిని వ్యక్తం చేసే రాజకీయ నుడికారంలో కులమే ప్రధాన అంశం. మొత్తంగా బీహార్ రాజకీయాల నుడికారమే కులపరమైనది. కమ్యూనిస్టు పార్టీలు అంతకంటే భిన్నమైన నుడికారాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నం చేసినప్పటికీ కుల ఆధిపత్యాన్ని కేంద్రంగా తీసుకొని మాట్లాడడమే వారి ప్రాబల్యప్రాంతాలలో కూడ ప్రజల అలవాటు. బీహార్‌లో నక్సలైట్ ఉద్యమం ఆవిర్భావ తొలి ఘట్టాలలో ఒకటిగా భావించే ఒక పెద్ద కాగడాల ఊరేగింపు 1970 ఏప్రిల్.4వ ఆరా పట్టణంలో (ప్రస్తుత భోజ్‌పూర్ జిల్లా కేంద్రం) జరిగింది. ఆ ఊరేగింపు ఇచ్చిన ప్రధాననినాదం 'హరిజనిస్తాన్ కొట్లాడి సాధిస్తాం' (హరిజనిస్తాన్ లడ్‌కే లేంగే). అందరు పరిశోధకులూ గమనించిన విషయం ఏమిటంటే పార్టీల కార్యకర్తల పరిభాష ఏమైనా, ఉద్యమాలలో ఉన్న ప్రజలు తమ పోరాటాన్ని 'ఇజ్జత్‌కీ లడాయి' అని వర్ణిస్తారు. ఇజ్జత్ అంటే మానమర్యాదలు, గౌరవం అని అర్థం. నిజానికి నక్సలైట్ పార్టీల నేతృత్వంలో జరిగే పోరాటాలలో భూమి, కూలిరేట్లు, సామాజిక గౌరనం, రాజకీయ స్వేచ్ఛ, సమాన ప్రతిపత్తి తదితర అంశాలన్నీ కలగలిసి ఉన్నాయి. ఆ పార్టీల రిపోర్టులలోనూ మేధావుల విశ్లేషణలోనూ భూమి, కూలిరేట్లు వంటి విషయాలకు కేంద్రస్థానం ఇవ్వడం జరుగుతుంది. కానీ జనం మాత్రం అన్ని అంశాలనూ కలిపి 'ఇజ్జత్' అంటారు. సంప్రదాయకంగా హైందవ సమాజంలోని సామాజిక ఆర్థిక వ్యవస్థలో 'ఇజ్జత్' అనేదాన్ని నిరాకరించడమే ఆధిపత్యానికి సూచికగా, సంకేతంగా ఉండింది. అన్నిరకాల ( ఆర్థిక, సాంఘిక) లేమికీ ఈ నిరాకరణ ఒక సింబల్.

తిరుగుబాటు చేస్తున్నవారు భూమి కోసం కొట్లాడినా కూలీ రేట్లకోసం కొట్లాడినా సామాజిక గౌరవం కోసం కొట్లాడినా సమాన సాంఘిక ప్రతిపత్తికోసం కొట్లాడినా రాజకీయ స్వేచ్ఛకోసం కొట్లాడినా వాళ్లు 'నువ్వెంతో నేనంతే' అనే ఇజ్జత్‌ను కోరుకుంటారు. నక్సలైట్ పార్టీల నాయకత్వంలోనూ ఇతర రాజకీయ సంస్థల నాయకత్వంలోనూ ఏ పార్టీ లేకుండ గ్రామస్థాయిలో జరిగే ఘర్షణలలోనూ పేద- దళిత ప్రజలు వివిధ డిమాండ్లతో 'ఇజ్జత్' కోపం పోరాటాలు చేసారు, చేస్తున్నారు. పోరాటాలను మించి ఆ చైతన్యం బీహార్ గ్రామాలలో విస్తరించింది. ఈ కోరికను కేవలం భూస్వాములే కాదు, కులం రీత్యా ఇతరులకు ఇజ్జత్ నిరాకరించే ఆధికత్యలో ఉన్న వారందరూ నిరసిస్తారు. వారు ఒకటై ప్రతిఘటిస్తారు. బీహార్ సంప్రదాయంలో ఈ అణచివేత భౌతిక బలప్రయోగంతో జరిగేది. లఠేడ్‌ల లాఠీల ప్రయోగం ఇందులో ముఖ్యఅంశం. దళిత-పేదల తరఫున పనిచేసే ఉద్యమాల ఆయుధబలం పెరిగేకొద్దీ ఆధిపత్యశక్తుల ఆయుధబలమూ పెరిగింది. లఠేడ్‌ల స్థానంలో సేనలొచ్చాయి. లాఠీల స్థానంలో తుపాకులొచ్చాయి. కానీ సంప్రదాయక తర్కం ప్రకారం అవి కులం ప్రాతిపదికన తయారయ్యాయి. అంటే అర్థం ఆయా కులాలకు చెందిన వారందరూ ఆ సేనలలో భాగమని కాదు. కావచ్చు కాకపోవచ్చు. కానీ సేనల సాంఘిక ప్రాతిపదిక కులమే. అందులో నాయకత్వస్థానంలో భూస్వాములు ఉండవచ్చు (సాధారణ రైతులు కూడ ఉండవచ్చు). కానీ ఈ సేనల కాల్బలం ఎక్కువగా మామూలు రైతులే. అణిగిమణిగి పడి ఉండవలసినవారు 'ఇజ్జత్' అంటూ ముందుకు రానడాన్ని - దానితో పాటు కూలిరేట్ల పెంపుదల కోరడాన్ని - ప్రభుత్వ భూములు తమకే ఇవ్వాలని కోరడాన్ని - సహించలేని కుల పెత్తందార్లయిన రైతులే.

1980లలో భూమిహార్ల బ్రహ్మర్షిసేన గయ జిల్లాలో ఏర్పడింది.( భూమిహార్లు తమను తాము బ్రాహ్మణులుగా భావిస్తారు- బ్రాహ్మణులు ఒప్పుకోకపోయినా- అందువల్ల వాళ్లకు సంబంధించిన పేర్లలో బ్రాహ్మణధ్వని చాలా ఉంటుంది). నక్సలైట్‌ల ఎదురుదాడిలో అది ఎక్కువకాలం నిలవలేకపోయింది. 1990లలో గయ, జహానాబాద్ జిల్లాలలో మళ్లీ భూమిహార్ల సేనగానే సవర్ణ లిబరేషన్ ఫ్రంట్ ఏర్పడింది. అది కూడ బలహీనమైపోయిన తరుణంలో ఇప్పుడు రణబీర్‌సేన పుట్టుకొచ్చింది. రణబీర్‌సేన ఈ మధ్యకాలంలో రాజపుత్రులను కూడ ఆకర్షిస్తున్నట్టు వినికిడి. రాజపుత్రులకు తమ స్వంతసేన లేదా అంటే పలమౌ జిల్లాలో సన్‌లైట్‌సేన కొంతకాలం పని చేసింది.

యాదవులు, కూర్మిలు మొదలయిన వెనుకబడిన కులాలు అగ్రకుల ఆధిక్యత వున్న గ్రామాలలో వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడం, నక్సలైట్ పార్టీలకు సన్నిహితంగా వుండడం కద్దు. యాదవులే ప్రధానంగా నక్సలైట్లుగా భావించబడే గ్రామాలున్నాయి. అయితే ఈ కులాలే ప్రధాన రైతాంగంగా వున్నచోట్ల నక్సలైట్ వుద్యమానికి ఆ కులస్తులే శత్రువులు అయ్యారు. అటువంటి చోట్ల యాదవ కులస్తులు, కూర్మి కులస్తులు కూడ నక్సలైట్లతో తలపడడానికీ నక్సలైట్లతో వున్న దళిత ప్రజానీకాన్ని అణచివేయడానికీ సాయుధ సేనలు తయారు చేసుకున్నారు. పాట్నా, నలందా జిల్లాలలో యాదవుల లోరిక్ సేన; పాట్నా, జహానాబాద్ జిల్లాలలో కూర్మీల భూమిసేన ఈ విధంగానే ఏర్పడ్డాయి.

అయితే నక్సలైట్ల ఎదురుదాడిలో ఈ సేనలన్నీ దాదాపు స్తబ్దం అయిపోయినట్టే. ఒక్క రణబీర్‌సేన మాత్రమే ప్రస్తుతం 'ఆక్టివ్'గా వుంది. నక్సలైట్ల ప్రాబల్యం వున్న గ్రామాలలో వారి వెనుకవుండే దళిత-పేద ప్రజానీకం ఎక్కువగా భయపడేది ఈ సేనలకేగాని పోలీసులకు కాదు. పోలీసులు అసలే జోక్యం చేసుకోరని కాదు. చేసుకుంటుంటారు. అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు, చిత్రహింసలు, ఇళ్ల విధ్వంసం జరుగుతూనే వుంటుంది. కానీ తెలంగాణతో పోల్చుకుంటే తక్కువే. ఎక్కువ అణచివేత సేనలనుండే వస్తుంది. పోనీ 'వాళ్లూవాళ్లూ కొట్టుకుంటున్నార'ని పోలీసు యంత్రాంగమేమయినా నిష్పాక్షికంగా చట్టాన్ని ఇద్దరికీ వర్తింపజేస్తుందా అంటే అదేమీ లేదు. 'సేనల' కార్యకర్తలను కూడ అప్పుడప్పుడు అరెస్టు చేస్తారు, కేసులు పెడతారు. కానీ పోలీసులు ప్రధానంగా దృష్టి పెట్టేది - దృష్టి పెట్టిన మేరకు - నక్సలైట్లపైనా వారి సానుభూతిపరులపైనా. సేనల దాడులను అరికట్టడానికి పోలీసులు పెద్దగా చర్యలు తీసుకున్నట్టు దాఖలాలు లేవుగానీ ఆ దాడులు జరిగిన తరువాత ఇవతలి వైపునుండి ఎదురు

దాడులు జరగకుండ నిరోధించడానికి చాలా బలంగా కృషిచేస్తారు. బాతె తరువాత జరుగుతున్నది ప్రధానంగా అదేనని దిగువ చూద్దాం.

## పోలీసు చర్యలు

బాతె తరువాత జరగగల ప్రతీకారాన్ని నిరోధించే సందర్భమొకటే కాక మా బృందం గమనించిన నిర్బంధానికి ఎన్నికలు కూడ ఒక సందర్భమే. 'లిబరేషన్' బీహార్ రాష్ట్రంలో 16 చోట్ల తన అభ్యర్థులను నిలబెట్టింది. పార్టీ యూనిటీ, ఎంసిసిలు ఎన్నికల బహిష్కరణ పిలుపునిచ్చాయి. లిబరేషన్‌కు బీహార్ రాష్ట్ర అసెంబ్లీలో 6 సీట్లున్నాయి కాబట్టి వోట్లు బాగానే వచ్చే 'ప్రమాదం' వుంది. పార్టీ యూనిటీ మాటకొస్తే ఆ పార్టీ ప్రాబల్యం వున్న పతరియా నంటి గ్రామాలలో ప్రజలలో చాలామంది తాము గత ఎన్నికలలో ఎన్నికలు మూకుమ్మడిగా బహిష్కరించామనీ ఈసారి కూడ బహిష్కరించబోతామనీ మాతో చెప్పడాన్ని బట్టి ఆ పార్టీ బహిష్కరణ పిలుపు ప్రభానం వుండే 'ప్రమాదం' కొంత వుంది. ఈ రెండు 'ప్రమాదాలనూ' (వాళ్లకు వోటు వేయడమైనా వీరి పిలుపునమసరించి ఎన్నికలు బహిష్కరించడమైనా) ప్రజల ప్రజాస్వామిక హక్కులే అయినప్పటికీ వీటిని నివారించడం తన కర్తవ్యంగా - తెలంగాణలో లాగే - బీహార్ పోలీసు యంత్రాంగం భావించింది. పోలీసు నిర్బంధానికి ఇది కూడ ఒక కరాణం.

## అరెస్టులు

మేము పర్యటించిన 16 గ్రామాలలోనూ పోలీసులు ఏదో ఒక నెపం పెట్టి చాలామందిని అరెస్టు చేసారు. కొందరిని పాత కేసులు తవ్వితీసి అరెస్టు చేసారు. అయితే ఎక్కువ భాగం 'సెక్యూరిటీ ప్రొసీడింగ్స్' (సెక్షన్ 107 సిఆర్‌పిసి) కింద 'ముందు జాగ్రత్త'గా అరెస్టు చేసారు. ఎన్నికలయిపోయే దాకా వాళ్లను లోపల వుంచడం తప్ప ఈ 'ముందుజాగ్రత్త'కు వేరే అర్థమేమీ లేదు. పౌరుల స్వేచ్ఛను అక్రమంగా హరించడానికి సెక్షన్ 107ను తరచూగా దుర్వినియోగం చేయడం జరుగుతున్నదనేది భారతదేశ వ్యాప్తంగా పోలీసు యంత్రాంగంపైన వున్న ఒక విమర్శ. అందులోనూ ఈ దుర్వినియోగం ప్రత్యక్షంగా రాజకీయ కారణాల వల్ల జరుగుతుంది. పాలకపక్షానికి గిట్టని ప్రతిపక్ష కార్యకర్తలనూ ప్రజాఉద్యమకారులనూ నిర్దిష్టమైన నేరారోపణ లేకుండ కొన్ని వారాలపాటు అడ్డం తొలగించుకోవడానికి సెక్షన్ 107ను వాడుకుంటున్నారు. ఇది రాజ్యాంగ ప్రాథమిక హక్కయిన ఆర్టికల్ 21కి పూర్తిగా నిరుద్ధం. అయినప్పటికీ ఇది నిరాఘాటంగా సాగుతూనే వుంది. బీహార్‌లో 'లిబరేషన్' కార్యకర్తలను కనీసం వెయ్యిమందిని ఈ విధంగా ఏ నేరారోపణ లేకుండ నిర్బంధించారని ఆ పార్టీ ఎన్నికల కమిటీ మా బృందంతో చెప్పింది. మేము పర్యటించిన గ్రామాలలోనే భేవర్ గ్రామంలోని ఖగాడియాటోలాలో పోలీసులు నలుగురు లిబరేషన్ కార్యకర్తలను అరెస్టు చేసి, ఎదురు తిరిగిన కుంతీదేవి అనే స్త్రీ తల పగలగొట్టారు. ఇస్మాయిల్‌పూర్‌లో ఏడుగురిని అరెస్టు చేసారు. ఈ రెండు గ్రామాలూ జెహానాబాద్ జిల్లా జెహానాబాద్ బ్లాక్‌లో వున్నాయి. జెహానాబాద్‌లో లిబరేషన్ అభ్యర్థి పోటీలో వున్నాడు. అతని ప్రచారాన్ని బలహీనపరచడానికే పోలీసులు ఈ సెక్షన్ 107 అరెస్టులకు పాల్పడుతున్నారని ఆ పార్టీ నాయకులు ఆరోపించడంలో అతిశయోక్తి లేదు. అదే నియోజకవర్గంలోని అర్వాల్‌లో నలుగురిని, బన్వరియాగంజ్, కుడ్వా గ్రామాలలో ఇద్దరిని అరెస్టు చేసారు. పోలీస్ అధికార్లనడిగితే ఎన్నికలప్పుడు హింస జరగకుండ వుండడానికి 'అసాంఘిక శక్తులం' దరినీ అరెస్టు చేస్తున్నామనీ ఎవ్వరిపట్లా నిపక్ష చూపించడం లేదనీ అంటారుగానీ 'అసాంఘిక శక్తుల' నిర్వచనం పోలీసులిచ్చేదే కదా!

## గ్రామాలపైన దాడులు

అండర్‌గ్రౌండ్ నక్సలైట్ల కోసం వెతికే క్రమంలో పోలీసులు పారా మిలిటరీని వెంటబెట్టుకొని గ్రామాలను చుట్టుముట్టి సోదా చేస్తారు. ఆ క్రమంలో ప్రజలను భయభ్రాంతులు చేయడం, కొట్టడం, స్త్రీలను అసహ్యంగా తిట్టడం, అవమాన పరచడం దాదాపు మేము పర్యటించిన ప్రతీ గ్రామంలోనూ జరిగింది.

పాట్నా జిల్లా బిక్రంబ్లాక్‌లోని హైబస్‌పూర్ గ్రామంలో 1997 మార్చి 23వ 10 మంది దళితులను రణబీర్‌సేన భూమిహార్లు హతమార్చిన సంగతి పైన చెప్పాము. అప్పుడు ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 1.2 లక్షల నష్టపరిహారం ఇచ్చి, మొత్తంగా ఆ వాడకు (ముసహార్ అనే దళిత కులం నివసించే వాడ) ఇళ్ల కాలనీ మంజూరు చేసింది. కానీ 1997 చివరి భాగానికచ్చే సరికి హైబస్‌పూర్ దళితవాడలో 'పార్టీ యూనిటీ' నక్సలైట్లు ప్రవేశిస్తున్నారని నివి దళితులపైన నిర్బంధం పెంచింది. 1997 చివరి నెలలో ఆ ఊరి ముసహార్ టోలాపైన పోలీసులు రెండుసార్లు దాడి చేసారు. మొదటిసారి బాబునంద్, బహదూర్ అనే ఇద్దరు యువకులను నిర్బంధించి కొట్టి నిడిచిపెట్టారు. రెండవసారి మొత్తంగా టోలా మీద పడి కర్రలతో తుపాకులతో బూట్లతో జనాన్ని చితకబాదారు. అనారోగ్యంతో వున్న ఇద్దరు స్త్రీలను ఇళ్లనుండి బయటకు లాగి కొట్టారు.

జెహానాబాద్ జిల్లాలోని శివనన్ గ్రామం కొందరు పార్టీ యూనిటీ కార్యకర్తల స్వగ్రామం కావడంతో బాతె మారణకాండ తరువాత (జరగగల ప్రతీకారాన్ని అటకాయించడం కోసం) పోలీసులు ఆ గ్రామంపైన ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. బాతె ఊచకోత తరువాత ఈ ఊరిపైన కనీసం అరడజను దాడులు జరిగాయి. ఆ గ్రామానికి చెందిన నగీనా అనే అండర్‌గ్రౌండ్ కార్యకర్త బంధువుల ఇళ్లన్నీ ఈ దాడులలో విధ్వంసానికి గురయ్యాయి. గిన్నెలు, తపేళాలు, కిటికీ చెక్కలు, తలుపు గుమ్మాలు, గాదెలు, కుండలు అన్నీ ధ్వంసం అయ్యాయి. ధాన్యంలో నీళ్లు, కిరోసిన్, మట్టి కలిపారు. ఇంట్లో దొరికి డబ్బు, వెండి, బంగారం తీసుకుపోయారు. గౌరీదేవి ఇంట్లోని కిరోసిన్ బావిలో పోసారు. విద్యాదేవి ఇంట్లో చుట్టపు చూపుగా వచ్చిన ఆమె అల్లుడిని స్త్రీల ఎదుటే బట్టలు విడిపించి - బాంబులకోసం, తుపాకుల కోసం వెతుకుతున్నామని చెప్పి - సోదా చేసారు.

ఒకప్పుడు సవర్ణ లిబరేషన్ ఫ్రంట్ అనే సేనలో వుండిన ఈ ప్రాంతానికి చెందిన బిందు సింగ్ అనే పెత్తందారు కొన్నాళ్లు స్తబ్దంగా వుండి ఇప్పుడు రణబీర్ సేన వైపు మొగ్గుతున్నాడని ఆ రకంగా జహానాబాద్ జిల్లాలోని ఈ ప్రాంతంలో కూడా రణబీర్ సేన ప్రమాదం పెరిగే అవకాశం వుందని ఈ ఊరిలో అన్నారు.

ఈ ఊరి స్త్రీలు చెప్పిన ఇంకొక విషయం ఇతర గ్రామాలలో కూడ స్త్రీలు చెప్పారు. తెల్లవారుజామున గ్రామంపైన దాడి చేసే పోలీసులు పొలాలవైపు పోతున్న స్త్రీలను పట్టుకొని 'సామాన్ల' కోసం (తుపాకుల కోసం) సోదా చేస్తామని చెప్పి వాళ్ళు కప్పుకున్న చద్దర్‌లు తీయమని వేధిస్తారు. నిజానికి ఇది స్త్రీలను లైంగికంగా అవమాన పరచడం కోసం చేసే పనే. ఇళ్లపైన దాడి చేసినప్పుడు కూడ స్త్రీలను బండబూతులు తిట్టడం, భర్త ఇంట్లో లేకపోతే 'నక్సలైట్లతో పడుకోవడానికి మొగుణ్ని పంపించేసావా' అని దూషించడం దాదాపు అన్ని గ్రామాలలోనూ జరిగింది.

## జప్తు

ఏదైనా కేసులో ముద్దాయిగా వున్న వ్యక్తి దొరకకపోతే అతని ఇంట్లోని చరాస్తిని జప్తు చేసుకోవడానికి కోర్టు నుండి పోలీసులు ఒక ఆర్డర్ తీసుకొని ఆ పేరుమీద ఇళ్లకు ఇళ్లే లూటీ చేసిన అనేక సంఘటనలు మా దృష్టికి వచ్చాయి.

ఈ విషయంలో పోలీసులనే కాక కోర్టులను కూడ తప్పు పట్టాలి. దేశంలో వేరే ఎక్కడా కోర్టులు అంత సులభంగా జప్తు ఆర్డర్లు ఇవ్వవు. ఒకటికి నాలుగు సార్లు అరెస్టు వారంట్లు జారీ చేస్తారు. అప్పటికీ ముద్దాయి దొరకకపోతే ప్రకటన జారీ చేస్తారు. ఆ తరువాతగానీ ఆస్తి జప్తుకు ఆర్డర్ ఇయ్యరు. బీహార్ రాష్ట్రంలో అందుకు భిన్నంగా ఎఫ్ఐఆర్ బుక్ అయిన రెండవ రోజే కోర్టులు జప్తు ఆర్డర్‌లు జారీ చేస్తున్నాయి. పోలీసులు ఆ కాగితాన్ని అడ్డం పెట్టుకొని ఇళ్లు లూటీ చేస్తున్నారు. ఈ జప్తుచేసే క్రమాన్ని హిందీలో 'కుడ్కి జప్తి' అంటారు. పోలీసులు కుడ్కి జప్తి కోసం వచ్చేటప్పుడు కనీసం ఆ ఆర్డర్ చూపించరు. సాక్షులెవ్వరినీ తీసుకొని రారు. జప్తుచేసుకున్న వస్తువుల జాబితా తయారు చేయరు. ఇంటివాళ్లను చితకబాది ఇంట్లోని వస్తువులన్నీ దోచుకొని పోతారు. చివరికి ఇంట్లో బర్రె, గొర్రె వుంటే దానిని కూడ తీసుకుపోయి పోలీస్ స్టేషన్‌లో కట్టేస్తారు.

జెహానాబాద్ జిల్లాలోని ఉబేర్ గ్రామం దీనికొక ఉదాహరణ. గత అసెంబ్లీ ఎన్నికలప్పుడు లిబరేషన్ వాళ్లకూ సిపిఐకీ ఆ గ్రామంలో జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి చచిపోయాడు. లిబరేషన్ వాళ్లు అతనిని కాల్చి చంపారు. దానికి ఆ గ్రామానికి చెందిన ఐదుగురు (లిబరేషన్ మద్దతుదార్లయిన) దళితులపైన పోలీసులు కేసులు పెట్టారు. వాళ్లు ఊరు వదిలిపెట్టి దూరప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇన్నాళ్లూ పోలీసులు ఏమీ చేయలేదు గానీ ఎన్నికలు ప్రకటించగానే రంగంలోకి దిగి వారి చరాస్తుల జప్తుకు కోర్టు ఆర్డర్ తీసుకొని 1998 ఫిబ్రవరి 3న గ్రామానికి వచ్చారు. ఇల్లు స్థిరాస్తిగానీ ఇంటి గుమ్మం చరాస్తి అనే తర్కం ప్రకారం అన్ని ఇళ్ల గుమ్మాలూ పెకిలించి (గోడలు నాశనం చేసి) తీసుకుపోయారు. అంతేకాదు, ఆ ఇళ్లల్లోని ప్రతీ గిన్నె, ప్లేటు, చెంబు, దాచుకున్న ధాన్యం మొత్తం, బట్టలు, కుర్చీలు - ఏదీ మిగిలించకుండ లూటీ చేసారు. సీతారాం పాశ్వాన్, రాంజీ పాశ్వాన్, చిటూర్ రవిదాస్, ఏకంగర్ పాశ్వాన్, విజయ్ తమోలి అనే అయిదుగురి ఇళ్లు ఈ విధంగా లూటీ అయ్యాయి, వాళ్ల బర్రెలను కూడ తీసుకుపోయి ఘోషి పోలీస్ స్టేషన్‌లో కట్టేసి, దాని మేతకు రోజుకు 100 రూపాయలిమ్మని డిమాండ్ చేస్తున్నారు! జప్తు ఆర్డర్లు అంత సులభంగా ఇవ్వడమే తప్పయితే ఏమి జప్తు చేయాలో ఎంత జప్తు చేయాలో కచ్చితంగా ఆర్డర్‌లో సూచించకుండ కుటుంబం జీవనాన్ని మొత్తంగా ధ్వంసం చేసే అవకాశం కల్గించడం మరీ అన్యాయం. ఉబేర్ ఒక ఉదాహరణ మాత్రమే. అనేక గ్రామాల్లో ఇదే ఘోష విన్నాము.

## ఎన్‌కౌంటర్

తెలంగాణ అంతగా కాకున్నా బీహార్‌లో కూడ 'ఎన్‌కౌంటర్' పేరిట హత్యలు అప్పుడప్పుడు జరుగుతుంటాయి. రెండు ఎన్‌కౌంటర్ ఘటనలను మా బృందం పరిశీలించింది.

జెహానాబాద్ జిల్లా కర్పిబ్లాక్‌లోని కొడిహార గ్రామంపైన 1998 ఫిబ్రవరి 11 తెల్లవారు జామున పోలీసుల దాడి జరిగింది. కాలకృత్యాలు తీర్చుకోవడానికి చేలల్లోకి పోతున్న జనాన్ని పట్టుకొని గ్రామంలో నక్సలైట్ దళం వుందనీ అదెక్కడుందో చెప్పాలనీ కొట్టారు. తరువాత ఊరిమీదికి పోయి ఇళ్లు సోదా చేయసాగారు. అగ్నుపండిట్ (బీహార్‌లో పండిట్ అనేది బ్రాహ్మణుల ఇంటిపేరు కాదు, కుమ్మరి కులస్తులు ఇంటిపేరు) ఇంట్లో వున్న 'పార్టీ యూనిటీ' దళం తప్పించుకుని పొలాలవైపు పోయింది. వాళ్లను చూసి పోలీసులు దూరంనుండి కాల్పులు జరుపగా వాళ్లలో చాలామంది తప్పించుకున్నారుగానీ బుటాలీ మాఝీ (18) అనే ముసహార్ కులానికి చెంది దళ సభ్యుడొకడు, పప్పు కుమార్ అనే మరొక దళసభ్యుడు మాత్రం పారిపోకుండ చేలలోనే దాక్కున్నారు. కుమార్ కుర్మి (బిసి) కులస్తుడు. పోలీసులు ఇళ్లు వదిలి చేలల్లో వెతకసాగారు. పప్పు కుమార్ కనబడగానే కాల్చి చంపారు. మాఝీ మాత్రం పోలీసులను చూసి తన ఆయుధం పారేసి చేతులెత్తి సరెండర్ అవుతానన్నాడు. పోలీసులతన్ని పట్టుకొని 50 గజాలు దూరం ఒక కుంట దగ్గరకు నడిపించి అక్కడ కాల్చి చంపారు.

జెహానాబాద్ జిల్లాలోనే మకర్‌పూర్ అనే గ్రామం వుంది. 1998 జనవరి 6 పొద్దున్న 7 గంటలకు మఫ్టీ పోలీసులు ఆ గ్రామం పైన దాడి చేసారు. ఆ సమయంలో ఆ ఊరి ముసహర్ (మాఝీ) టోలాలో నిజంగానే కొందరు నక్సలైట్లున్నట్టున్నారు. వచ్చినది రణబీర్ సేన అనుకొని వారే కాక జనం కూడ పారిపోయారు. పోలీసులు వెంటపడి కాల్పులు జరిపారు గానీ అందరూ తప్పించుకున్నారు. కానీ పోలీసులు పొలాలల్లో సోదా కొనసాగించారు. చెంబు పట్టుకొని పోతున్న రాంచందర్ ప్రసాద్ యాదవ్ అనే యువకుడు వారిని చూసి గాభరా పడి ఊరికి ఒక చివర (యాదవ్ టోలాలో) వున్న ముఖియా హరినారాయణ్ యాదవ్ ఇంటివైపు పరుగెత్తాడు. పోలీసులతన్ని పట్టుకొని ముఖియా ఇంటికి తీసుకొచ్చారు. ముఖియా కుటుంబం యావత్తు ఇంటి బయట కూర్చొని భయంభయంగా దృశ్యం చూస్తున్నారు. ఒక పోలీస్ కానిస్టేబుల్ ఆ యువకుడివి వారి ఎదుటికి తీసుకొచ్చి తుపాకి పట్టుకున్న చేతితోనే అతనివి కొట్టసాగాడు. అతని అనాలోచితమైన చర్యవల్ల తుపాకి పేలి ముఖియా కొడుకు శ్రీకాంత్ కుమార్ యాదవ్ (13) కాలికి తూటా తగిలింది. 'ఉగ్రవాదులతో ఎదురుకాల్పులు జరుపుతుండగా మధ్యలో శ్రీకాంత్ కుమార్ చిక్కుకుపోవడం వల్ల ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు' అని పోలీసులు కథ కల్పించారు. శ్రీకాంత్‌కు వైద్యం చేయించారు కానీ అతను బహుశా ఎప్పటికీ మామూలుగా నడవలేక పోవచ్చు. ●